రాజకీయాలకు అతీతంగా..

చిత్తూరు అభివృద్ధి

8వ పేజీలో

విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 30 ఆగస్టు 2025 8 పేజీలు

టీటీడీ ధార్మిక ప్రాజెక్టులపై..

టీటీడీ ఈవో సమీక్ష

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఆధ్వర్యంలోని అన్ని ధార్మిక ప్రాజెక్టుల పని తీరుపై టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు శుక్రవారం తిరుపతిలోని టీటీడీ పరిపాలన భవనంలో గల తన కార్యాల యంలో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఈవో మాట్లా డుతూ అన్నమయ్య కీర్తనలు విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లేం దుకు రాష్ట్ర స్థాయి కాంపిటీషన్లు నిర్వహించాలని, అందుకు ముందస్తుగా ఆడిషన్లు చేపట్టాలని సూచించారు. అదేవిధంగా అన్నమయ్య సాహి త్యాన్ని కళా శాలలు, విశ్వవిద్యాలయలలో

2లో

తెలుగు భాషోద్యమానికి పితామహుడు..గిడుగు

కలెక్టరేట్‌లో తెలుగు భాష దినోత్సవం

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తెలుగు భాష ఔన్నత్యానికి తెలుగు భాషా యోధుడు గిడుగు వెంకట రామమూర్తి విశేష కృషి చేశారని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్‌లో పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన తెలుగు భాషా దినోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా గిడుగు వెంకట రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ వ్యవహారిక భాషోద్యమానికి పితామహు డిగా గిడుగు చేసిన కృషి ఫలితంగానే ఈ రోజు ఆయన జయంతిని తెలుగు భాషా దినోత్సవంగా జరుపుకుంటున్నాం. పిల్లలందరూ తెలుగు రాయడం, చదవడం, మాట్లాడడంపై మక్కువ చూపాలని అన్నారు.డిఆర్ఓ నరసింహులు మాట్లాడుతూ ఇంగ్లీష్ మాధ్యమం విస్తరించడంతో తెలుగులో మాట్లాడటం తగ్గిపోతుంది. పిల్లలు ప్రతిరోజూ తెలుగు పత్రికలు చదవాలి. వేమన సుమతీ శతకం వంటి సాహిత్యాన్ని అవగాహన చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం అనంతరం తెలుగు భాషకు సేవలందిస్తున్న పండితులను జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెరువు ఇక్కడ..

పనులు అక్కడ

- ఓ చోట నాయకుడు ఇష్టారాజ్యం
- ఎఫ్‌డిఆర్ నిధులకు స్కెచ్ ...
- ఒకే పని రెండు బిల్లులు
- చెరువుల పేరుతో దోపిడి

విశాలాంధ్ర - దొరవారిసత్రం: తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారాన్ని అడ్డంపెట్టుకుని ఇష్టానుసారంగా చెలరేగిపోతున్నారు. చెరువు కట్టలను బాగు చేయడానికి కేటాయించిన నిధులను ఓ చోటా నాయకుడు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తూ ప్రజాధనాన్ని స్వాహా చేస్తున్నాడు. ఎఫ్‌డిఆర్ క్రింద మంజూరైన నిధులను చెరువు కట్ట మరమ్మతులకు ఇరిగేషన్ అధికారులకు ముడుపులు చెల్లించి మరొక దగ్గర తూతూ మంత్రంగా పనులను చేస్తూ దోచ్చేస్తున్నాడు. 2024 ఫెంగల్ తుపాన్ ప్రభావంతో చెరువు కట్ట మరమ్మతులకు తిరుపతి జిల్లా దొరవారి సత్రం మండల పరిధిలోని అక్కరపాక గ్రామ సమీపంలో ఉన్న చెరువుకు

2లో

ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా..

చర్యలు చేపట్టండి

- కమిషనర్ ఎన్.మౌర్య

విశాలాంధ్ర - తిరుపతి: రుయా పరిసర ప్రాంతాల్లో వాహన చోదకులకు, భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికలో వచ్చిన పిర్యాదులు మేరకు శుక్రవారం రుయా హాస్పిటల్ నుండి అలిపిరి, జూ పార్కు మార్గంలో పుట్ పాత్, రోడ్ల పైన ఉన్న తోపుడు బండ్లు, పసుపు - కుంకుమ వ్యాపారాలను అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. అక్కడ వ్యాపారం చేస్తున్న వారితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అలిపిరి వద్ద తోపుడు బండ్లు, టిఫిన్ షాపులు, పసుపు - కుంకుమ అమ్మేవారు పుట్ పాత్ లు, రోడ్లు.పై వ్యాపారాలు చేయడం నడిచే వెళ్ళే వారు, వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారనే పిర్యాదులు వస్తున్నాయన్నారు. పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు, ట్రాఫిక్ పోలీసులు సమన్వయం చేసుకుని వ్యాపారం చేస్తున్న వారిని గుర్తించాలన్నారు. వ్యాపారస్థులకు ప్రత్యే కంగా వెండింగ్ జోన్ ఏర్పాటు చేసి అక్కడ వ్యాపారాలు చేసుకునేలా చేస్తే ట్రాఫిక్ ఇబ్బందులు ఉండవన్నారు. ఆదిశగా చర్యలు చేపట్టాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డి.ఈ. మధు, ఏసిపి మధు, శానిటరీ సూపర్ వైజర్ చెంచయ్య తదితరులు ఉన్నారు.

టీటీడీ ఈవో సమీక్ష

(మొదటి పేజీ తరువాయి) పరిశోధనలకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పిల్లలకు, యువతలో అన్నమయ్య కీర్తనలు పట్ల మక్కువ పెంచేందుకు వినూత్న కార్యక్రమాలు రూపొందించాల్సిందిగా ఆయన అధికారులను ఆదేశించారు. హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో సరి కొత్త కార్యక్రమాలను ప్రారంభించాలని ఆదేశించారు. హరికథకు పూర్వ వైభవం తీసుకురావడానికి ఈ నెల 31న నిర్వహించబోయే "హరికథ వైభవం" కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.ప్రతి ప్రాజెక్ట్ కు ఈవెంట్స్ తో కూడిన వార్షిక క్యాలెండర్ సిద్ధం చేయాలని ఆదేశించారు.అన్ని టీటీడీ ఆలయాలలో క్రమం తప్పకుండా సాంస్కృతిక, ఆధ్యాత్మిక , భక్తి కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు.గిరిజన ప్రాంతాలలో శ్రీనివాస కళ్యాణాలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు.ఎస్వీ రికార్డింగ్ ప్రాజెక్ట్ ద్వారా అన్నమయ్య కీర్తనలను సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం చేసి యువతకు చేరువ చేయాలని ఆదేశించారు.ఈ సమీక్షా సమావేశంలో జేఈఓ శ్రీ వీరబ్రహ్మం, ఇతర ప్రాజెక్టుల అధికారులు పాల్గొన్నారు.

చెరువు ఇక్కడ.. పనులు అక్కడ

(మొదటి పేజీ తరువాయి) ఎఫ్డీఆర్ క్రింద 5 లక్షల రూపాయలు మంజూరయ్యాయి. అయితే ఈ పనులను ఓ చోట నాయకుడు చెరువు తూములు, కల్వర్టుల వద్ద పనులు చేయకుండా మరొక దగ్గర పనులు తూతూమంత్రంగా చేస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం నోరు మెదపడం లేదని పలువురు విమర్శలు చేస్తున్నారు.

ఒక పని రెండు బిల్లులు...: అక్కరపాక గ్రామానికి సమీపంలోని చెరువులోకి వర్షపు నీరు వచ్చే ఫీడర్ చానల్ ఒరవ కాలువకు మార్చి 2025న రూ.3,63464 లతో మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరయ్యాయి. ఈ పనులను మే నెలలో 820 మంది ఉపాధి కూలీలతో ముతరాశిపాళ్లెం గ్రామం సమీపంలోని అటవీ భాగం నుండి అక్కరపాక చెరువు కట్ట వరకు సుమారు 3 కిలో మీటర్లు, 3 నుంచి 4 మీటర్ల వెడల్పు గల కాలువను ఉపాధి కూలీలతో కాలువ పనులు చేశారు. అయితే అదే కాలువ పనిని ఓ చోటా నాయకుడు అధికారుల కళ్లుగప్పి రెండో సారి పైపై పూతల వేసినట్లు అక్కడక్కడా గాట్లు వేసి బిల్లు చేసుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే పట్టించుకోవలసిన అధికారులు మాత్రం నాయకుల ఒత్తిడులకు లొంగి నోరు మెదపడం లేదని పలువురు అంటున్నారు. ఈ విషయంపై ఇరిగేషన్ ఈఈ ని వివరణ కోరగా.. అక్కరపాక చెరువుల మరమ్మతుల పనులను పరిశీలించి ఏవైనా అవకతవకలు జరిగితే చర్యలు తీసుకుంటామన్నారు.

అక్రమాలను అరికట్టడానికే..

స్మార్ట్ రేషన్ కార్డ్ పంపిణీ

- రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగ రెడ్డి

విశాలాంధ్ర – పుత్తూరు: పుత్తూరు మున్సిపాలిటీ, మొదటి వార్డ్,మిట్టపల్లూరు రేషన్ షాప్ లో 726 స్మార్ట్ రేషన్ కార్డులను రాష్ట్ర వన్నియకులక్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్,జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు షణ్ముగ రెడ్డి సచివాలయ అధికారులతో కలిసి పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర వన్నియకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ షణ్ముగ రెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తోంది. ఈ నేపథ్యంలో రేషన్ సరఫరాలో అవినీతి, అక్రమాలను నియంత్రించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఈ ప్రక్రియలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా నాలుగు దశల్లో క్యూఆర్ కోడ్తో కూడిన కోటి 45 లక్షల స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేయనుంది.ఏపీలో చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రేషన్ వ్యవస్థను సంస్కరించడంపై దృష్టి పెట్టింది. పేదలకు అందాల్సిన రేషన్ సరుకులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు పలు చర్యలు తీసుకుంటోంది. ఎండియు వ్యవస్థను రద్దు చేసి, చౌక ధరల దుకాణాల్లో సరుకులు తీసుకునే విధానాన్ని తిరిగి ప్రారంభించింది. అలాగే, కొత్త రేషన్ కార్డులతో పాటు క్యూఆర్ కోడ్ ఉన్న స్మార్ట్ రేషన్ కార్డులను ప్రవేశపెట్టింది. ఈ స్మార్ట్ కార్డులను రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ ప్రారంభించడం జరిగింది.స్మార్ట్ రేషన్ కార్డుల వల్ల వచ్చే ఉపయోగాలు ఏంటంటే..స్మార్ట్ రేషన్ కార్డులతో రేషన్ పంపిణీలో అవినీతి, అక్రమాలను ప్రభుత్వం నియంత్రించనుంది. ఈ కార్డుతో రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ సరుకులు సులభంగా పొందవచ్చు. రేషన్ షాపుల్లో రద్దీ తగ్గి, సరుకుల పంపిణీ వేగంగా, సజావుగా జరుగుతుంది. ఈ కార్డుల వల్ల సరఫరా వ్యవస్థ వేగవంతం కావడమే కాకుండా, మోసాలకు అడ్డుకట్ట పడుతుంది. లబ్ధిదారులకు రావాల్సిన సరుకులు ఇతరులకు చేరకుండా నిరోధించవచ్చు. అత్యవసర సమయాల్లో ఈ కార్డు అధికారిక గుర్తింపు కార్డుగా కూడా ఉపయోగపడుతుంది.ఈ కార్యక్రమంలో పుత్తూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ గోపాల్ రెడ్డి,పట్టణ బీసీ సెల్ కార్యదర్శి సంతోష్,మణి,ఆర్ముగం రెడ్డి,చిరంజీవి,మరియు సచివాలయ సిబ్బంది,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 1న ఫించన్లు పంపిణీ

జిల్లాలో 2.63 లక్షల మందికి రూ.112.36 కోట్ల పంపిణీ : జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్

విశాలాంధ్ర – తిరుపతి కలెక్టరేట్: జిల్లాలోని 2,63,350 మంది ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత ఫించన్ దారులకు రూ.112.36 కోట్ల రూపాయలు సెప్టెంబర్ నెలకు పంపిణీ చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. వెంకటేశ్వర్ ఎస్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1వ తేదీ సోమవారం ఉదయం 6.30 గంటల నుంచి లబ్ధిదారుల ఇళ్ల వద్దకే పెన్షన్ల పంపిణీ జరగాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇందుకోసం డీఎల్డీఓలు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ సూచించారు. హెల్త్ మరియు వికలాంగుల పెన్షన్లకు నోటీసులు అందుకున్న వారు ఆగస్టు 31లోపు అప్పీలు చేసుకోవాలని, అలా అప్పీలు చేసుకున్నవారికి గత నెల ఇచ్చిన మొత్తమే ఈ నెల కూడా అందుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. పెన్షన్ పంపిణీ సందర్భంగా పింఛనుదారుల ఇంటి వద్దకే నమస్కారంతో, గౌరవంగా, చిరునవ్వుతో అందజేయాలని సిబ్బందికి ఆదేశించారు. ఇంటివద్ద ఇవ్వడం సాధ్యంకాకపోతే కారణాన్ని యాప్లో నమోదు చేయాలని కూడా స్పష్టం చేశారు. ఏదైనా కారణంగా పెన్షన్ అందుకోని లబ్ధిదారులు సెప్టెంబర్ 2న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ/వార్డు సచివాలయంలో తమ పెన్షన్ తీసుకోవచ్చు. గత నెలల్లో తీసుకోని పెన్షన్లు కూడా ఈ నెల మొత్తంతో కలిపి ఇస్తారని తెలిపారు. సెప్టెంబర్ 1న 100% ఫించన్లు పంపిణీ అయ్యేలా సంబంధిత ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించాలి: చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి

విశాలాంధ్ర –చిత్తూరు: జిల్లా డ్వాక్రా సంఘాల మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా జిల్లా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలని చిత్తూరు డిఆర్డిఏ పిడి శ్రీదేవి పిలుపునిచ్చారు. శుక్రవారం చిత్తూరులో ని జిల్లా సమాఖ్య సమావేశ మందిరంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల అధ్యక్షతన జిల్లా సమాఖ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ జిల్లా స్వయం సహాయక సంఘాల సభ్యులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టే పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థిక స్వాలంబన సాధించే దిశగా జిల్లా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాల న్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పథకాలకు సంబంధించి జిల్లా రాష్ట్రంలోనే మూడో స్థానంలో నిలిచిందని, కేవలం కొన్ని మండలాల పనితీరు లోపం వల్లనే మూడో స్థానం పడిపోయామని ఆ మండలాల పనితీరు మెరుగుపడితే జిల్లా రాష్ట్రానికి ఆదర్శవంతమవుతుందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అందరూ సమిష్టి కృషి చేయాలన్నారు. రుణాల రికవరీ పై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకంపై గ్రామీణ ప్రాంతాల్లో మహిళల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. భవిష్యత్తులో ఈ పథకం ఎంతో ఉపయోగపడుతుందని ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకునే విధంగా అందరూ కృషి చేయాలన్నారు. రుణాల రికవరీలో సంఘమిత్ర పాత్ర కీలకమని కావున జిల్లా సమాఖ్య ప్రతినిధులు సంఘమిత్రలను సమన్వయం చేసుకొన రికవరీపై దృష్టి పెట్టాలన్నారు. కిచెన్ గార్డెన్ లు, కోళ్ల పెంపకం వంటియూనిట్లకు కూడా రుణాలు మంజూరు చేయడం జరుగుతుంది చెప్పారు. ముఖ్యంగా డ్వాక్రా సంఘ సభ్యులు పరిస్థితులకు అనుగుణంగా కొత్త తరహా వ్యాపార కార్యక్రమాలను ఎంచుకొని నిర్వహించాలని అప్పుడే కొంతవరకు ఆర్థికంగా బొలోపేతం అయ్యే అవకాశం ఉందన్నారు. ఈ విషయాలన్నీ మండల సమాఖ్యలో చర్చించి సంఘ సభ్యులను చైతన్య పరచాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న ప్రతి పథకంపై మండల సమాఖ్యలో చర్చ జరగాలన్నారు. అప్పుడే మంచి ఫలితాలను సాధించే అవకాశం ఉంటుందన్నారు. ఈ దిశగా జిల్లా సమాఖ్య ప్రతినిధులు కృషి చేయాలని తెలిపారు. జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో కొనసాగుతున్న మహిళా నవోదయం పత్రికకు 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా మహిళా నవోదయం పత్రిక మహిళా ప్రతినిధులకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎంలు , సునీతా లక్ష్మి, సుభాషిని, జాబ్స్ మేనేజర్ సరిత రెడ్డి, ఏపీఎంలు హేమ, వెంకటరమణ,జిల్లా సమాఖ్య ప్రతినిధులు పాల్గొన్నారు.

పాకెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య

విశాలాంధ్ర– పుత్తూరు: దేశంలోనే ప్రప్రథమంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పాకెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేయడం జరుగుతుందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పేర్కొన్నారు.పుత్తూరు రూరల్ మండలం రామక్రిష్ణాపురం గ్రామ పంచాయతీ నందు రేషన్ కార్డుదారులకు స్మార్ట్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ గంజి మాధవయ్య పంపిణీ చేసారు.గతంలో వైకాపా ప్రభుత్వంలో వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటోతో లబ్ధిదారుల ఫోటోలు లేకుండా ఇవ్వడం జరిగిందని.. ఇప్పుడు ఇస్తున్న స్మార్ట్ కార్డులు ఏటీఎం కార్డు సైజులో గుర్తింపు కార్డుగా వాడుకోవచ్చని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పుత్తూరు మండల టీడీపీ అధ్యక్షుడు అరవ బాలాజీ, ప్రధానకార్యదర్శి హేమంత్, తడుకు సర్పంచ్ బొబ్బిలి యాదవ్, తడుకు సింగిల్ విండో ప్రెసిడెంట్ కరుణా యాదవ్, డైరెక్టర్ విజయభాస్కర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ కోట గజపతి, టీడీపీ నాయకులు హరి, జగ్గయ్య, చిన్నా తదితరులు పాల్గొన్నారు.

తిరుపతికి చేరిన త్రిసేనల బుద్ధ సర్క్యూట్ మోటార్సైకిల్ యాత్ర

ఘన స్వాగతం పలికిన కలెక్టరేట్

విశాలాంధ్ర –తిరుపతి కలెక్టరేట్: త్రిసేనల లార్డ్ బుద్ధ సర్క్యూట్ మోటార్సైకిల్ యాత్ర శుక్రవారం తిరుపతికి చేరుకుంది. కలెక్టరేట్ వద్ద అధికారులు, ప్రజాప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి కన్వీనర్గా రాహుల్ పాటిల్ బాధ్యతలు నిర్వహించారు. భారత రక్షణ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ యాత్రలో త్రిసేనల అధికారులు, బిమ్స్టెక్ (బిఐఎంఎస్టిఇసి) దేశాల ప్రతినిధులు పాల్గొన్నారు. బుద్ధుని శాంతి, కరుణ, సౌభ్రాతృత్వం వంటి శాశ్వత సందేశాలను దేశవ్యాప్తంగా వ్యాప్తి చేయడం ఈ యాత్ర ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. బుద్ధ సర్క్యూట్ పేరుతో పురాతన సాంస్కృతిక, ఆధ్యాత్మిక మార్గాలను పునరావిష్కరించడంలో ఈ మోటార్ సైకిల్ యాత్ర కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. ఈ యాత్రకు విదేశాంగ మంత్రిత్వ శాఖ, గృహ మంత్రిత్వ శాఖ, ల్యాండ్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా, నలందా యూనివర్సిటీ, బిమ్స్టెక్ సెక్రటేరియట్ మద్దతు అందిస్తున్నాయని, భారతదేశం నాగరికతా ఐక్యత, ప్రాంతీయ సాంస్కృతిక దౌత్యంపై ఉన్న దృష్టిని ఈ కార్యక్రమం ప్రతిబింబిస్తోందని అధికారులు పేర్కొన్నారు. స్వాగత కార్యక్రమానికి హాజరైనవారిలో జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, జిల్లా పర్యాటక అధికారి యం. జనార్ధన రెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి యం. భరత్ కుమార్ రెడ్డి, సాంస్కృతిక శాఖ ప్రతినిధి సి.మునికుమార్ ఉన్నారు. ఈ యాత్ర దశకు అధికారిక రాష్ట్ర భాగస్వామిగా ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ, జిల్లా పరిపాలనపూర్తిస్థాయిసహకారంఅందిస్తున్నాయనిఅధికారులు తెలిపారు.

ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిధి

⇨ నూతన విధానానికి బొజ్జల బృందమ్మ శ్రీకారం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: ముఖ్యమంత్రి సహాయనిధి పంపిణీ విషయంలో బొజ్జల బృందమ్మ సరికొత్త విధానానికి శ్రీకారం చుట్టారు. ఇంటి వద్దకే ముఖ్యమంత్రి సహాయనిధి ఆమె తీసుకెళ్లి లబ్ధిదారులకు అందిస్తోంది. ఇందులో భాగంగా శుక్రవారం పట్టణంలో పలువురి ఇళ్ల వద్దకు వెళ్లి ఈ సహాయనిధి అందించారు. మునెమ్మకు రూ.35814లు, హరి సురేష్ బాబుకు రూ.18,998లు, డి. చెంగమ్మకు రూ.35వేలు, పటాన్ భాషా కు రూ.44,422లు వి. బాలవెంకట సుబ్రహ్మణ్యంకు రూ.39,438లు, అల్లం మానసకు రూ.9,94,192లు మొత్తం రూ,.11,67,864 లబ్ధిదారులకు అందజేశారు. ఏడాది కాలంలో 147 మంది బాధితులకు రూ.1,78,76,702లు అందించామని బొజ్జల బృందమ్మ ఈ సందర్భంగా వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, తిరుపతి పార్లమెంటు కోశాధికారి కంఠా రమేష్, గాదిపాకల గోపీనాథ్, షాకీర్ అలీ, గుర్రప్పశెట్టి, మునికృష్ణ, ఖాదర్ బాషా, కరీం, అస్మత్, వెంకటేష్ చౌదరి, సీఎస్ మస్తాన్, రేణుకమ్మ , మల్లీశ్వరమ్మ, షఫీ, అమరావతి, హేమంత్, నింద్ర సుధాకర్, గుత్తా విజయ్ కుమార్, రాకేష్, బాలాజీ, లెనిన్ బాబు, సతీష్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి పట్టణం 18వ వార్డు పరిధిలో గల ఈశ్వరయ్యకాలనీలో అన్నదానం చేశారు. ఈ అన్నదాన కార్యక్రమానికి డీయస్పీ నరసింహమూర్తి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈయన చేతుల మీదుగా అన్నదానం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీయస్పీ నరసింహమూర్తి మాట్లాడుతూ... సీపీఐ ప్రజా సమస్యలు, పోరాటాలే కాకుండా సామాజిక కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీపీఐ చేపట్టిన అన్నదాన కార్యక్రమానికి తనను ఆహ్వానించిన నాయకులకు ఈశ్వరయ్య కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య, పట్టణ కార్యదర్శి రోడ్డ గోపి, రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు మహేంద్ర రెడ్డి, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు చారులత, శాఖ కార్యదర్శి మునెమ్మ, గంగమ్మ, పార్టీ పట్టణ నాయకులు మణికంఠ, మునిరాజా, మధు, కాలనీవాసులు పాల్గొన్నారు.

భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని 23వ వార్డు నందు రాయి దుర్గం యశ్వంత్ రాయల్ యువత ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక విగ్రహం వద్ద భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ చేతుల మీదుగా నిర్వహిం చారు. ఈసందర్భంగా కోలా ఆనంద్ మాట్లాడుతూ విఘ్నానలను తొలగించి విజయాలు చేకూర్చే వినాయక చవితి సందర్భంగా రాయదుర్గం యశ్వంత్ రాయల్ యూత్ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినం దనీయమని చిన్నతనం నుండే యువత సేవా దృక్పథం వైపు నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జయ, భార్గవ్‌రాయల్, చైతు,దిలీప్, రాకేష్ ,పునీత్, పవన్, లోకేష్, దేవ ,తదితరులు పాల్గొన్నారు.

విద్యాస్ వికాస్‌లో గణపతి వేడుకలు

- వైభవంగా విద్యార్థులుచే ఉట్టి కొట్టే కార్యక్రమం

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మండలంలో నూతనంగా ప్రారంభించిన విద్యాస్ వికాస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ లో శుక్రవారం కరస్పాండెంట్ విద్యా ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో వినాయక చవితి ఉత్సవాల వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ నేపథ్యంలో విద్యార్థిని,విద్యార్థులు హిందూ సంప్రదాయం ఉట్టిపడేలా వినాయకుణ్ణి భక్తి శ్రద్ధలతో పూజించి,ఉట్టి ఉత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు. అనంతరం విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి ఆచార సంప్రదాయం ప్రకారం విగ్రహాన్ని నిమ్మజ్జనం చేశారు.ఈ విషయం పై కరెస్పాండెంట్ విద్యా ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ వినాయక చవితి ఉత్సవాలు విద్యార్థులకు భారతీయ సంప్రదాయాన్ని మరియు పర్యావరణ పరిరక్షణను తెలియజేసేందుకు ఎంతో కీలకమన్నారు. హిందూ సాంప్రదాయాలు మొదటి పండుగ వినాయక చవితి ఇదే విద్యార్థులకు అత్యంత ప్రాధాన్యమైన పండుగ అని పేర్కొన్నారు. వినాయకునికి గురు జ్ఞానాన్ని, అడ్డంకులను తొలగించే శక్తిని గుర్తు చేశారు. సామాజిక మైత్రిని పాటించాలని సూచించారు.

సూపర్ సిక్స్ సూపర్ హిట్

స్త్రీ శక్తి విజయోత్సవ సభకు మహిళలు అందరూ తరలిరండి - వీరంగారి

విశాలాంధ్ర - చంద్రగిరి: ఎన్నికలకు ముందు తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టి అమలవరుస్తున్న సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయి స్త్రీ శక్తి పథకం విజయవంతం కావటంతో విజయోత్సవం సభ ను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు శాసనసభ్యులు పులివర్తి నాని సూచనలు ఆయన ఆధ్వర్యంలో చంద్రగిరిలో నేడు చేపట్టే స్త్రీ శక్తి విజయోత్సవ సభకు మహిళలు అందరూ బారీ సంఖ్యలో విచ్చేసి సభను జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ఖజానాకు భారమైనప్పటికీ ఇచ్చిన హామీని నిలబెట్టుకునే దిశగా కూటమి ప్రభుత్వం శ్రీ శక్తి పథకాన్ని అమలు చేసి చూపెట్టి విజయవంతం చేసినందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలోని మహిళలకు ఈ పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పించినట్లు అయిం దన్నారు. మహిళలు బస్సు చార్జీల రూపేణ ఖర్చు పెడుతున్న డబ్బులు వారి కుటుంబ అవసరాల కోసం వినియోగించుకోవడం సంతోషంగా ఉందన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళలందరికీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మహిళలు ఈ విజయో త్సవ సభ ద్వారా కృతజ్ఞతలు తెలుపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. చంద్రగిరి మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఏర్పాట్లు ను ఎంఎల్ఏ నాని దగ్గరుండి పర్యవేక్షిస్తున్నారు. పులివర్తి నాని ఆధ్వర్యంలో చంద్రగిరి వ్యవసాయ మార్కెట్ ప్రాంగణంలో నేటి ఉదయం 10 గంటలకు నిర్వహించే స్త్రీ శక్తి పథకం విజయోత్సవ ర్యాలీ చంద్రగిరి బైపాస్ నూర్ జంక్షన్ నుండి టవర్ క్లాక్ మీదుగా మార్కెట్ యార్డ్ ప్రాంగణం వరకు మహిళలతో భారీ ర్యాలీ నిర్వహించ నున్నారు, కావున తిరుపతి రూరల్ మండలంలోని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఎన్‌డిఎ కూటమి నాయకులు, కస్టర్, యూనిట్, బూత్ సెక్షన్ ఇంచార్జులు, కో కన్వీనర్లు, రాష్ట్ర, పార్లమెంటరీ, నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి నాయకులు ముఖ్యంగా మహిళలు తప్పనిసరిగా ఈ కార్యక్రమములో పాల్గొని తెలుగువిజయవంతం చేయవలసిందిగా వీరంగారి కోరారు.

ఓట్‌చోరీ పేరుతో ప్రజలను మోసం చేయకండి

విశాలాంధ్ర - గూడూరు : ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు ఓటు దొంగ దిగిపో అనే కార్యక్రమం గూడూరు పట్టణంలో పంటా శ్రీనివాసులు రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఎలక్షన్ కమిషన్ ఒకరాజ్యాంగ వ్యవస్థ అటువంటి వ్యవస్థ కేంద్ర ప్రభుత్వంలో వున్నా బీజేపీ పార్టీ ఎలక్షన్ కమిషన్ ను తన అధికారం బలంతో సామ,వేద ,దండోపాయలను ఉపయోగించి బీజేపీ తన చేతిలో కీలుబొమ్మగా మర్చివేసినది .2024 సార్వత్రిక ఎన్నికలు బీజేపీ కి ఎన్.డి.ఏ కూటమి కీ అధికారం వచ్చే విధంగా ఈవీఎం లు మేనేజి చేయటము ఓకే అడ్రస్‌తో వందల కొలది ఓటర్లు వుండడం ఒక వ్యక్తి కీ 3,4రాష్ట్రములో ఓటు వుండం ఓటర్ ప్రమేయం లేకుండా ఓటు తొలగించడం మరియు ఓకే వ్యక్తికి వేరువేరు వార్డు లలో, విధులలో 3,4 ఓటులు ఉండటం కాకుండా ఒకే వ్యక్తికి ఓకే ఓటు ఉండేలా ఆదార్ ను అనుసంధానం చేయాలని కాంగ్రెస్ పార్టీ సూచించింది. కర్నాటక రాష్ట్రం లోని మహదేవ పూర్ నియోజకవర్గం లో లక్ష ఓట్లు దొంగతనం జరిగింది అని రాహుల్ గాంధీ చెప్పారు . దానికి ఎలక్షన్ కమిషన్ ఇప్పటివరకు సమాధానం చెప్ప లేదు, మహరాష్ట్రా ఎన్నికలులో సాయంత్రం ఐదు గంటల నుండి పోలింగ్ 12 శాతం ఏవిధంగా జరిగింది. అంటే సమాధానం లేదు దాదాపు 70 లక్షలు ఓట్లు సాయంత్రం 5 గంటల తర్వాత ఏ విధంగా పోలింగ్ జరిగింది తెలుసుకోండి. ఈ కార్యక్రమంలో సర్వేపల్లి నియోజకవర్గం ఇంచార్జ్ పూల చంద్ర శేఖర్,గూడూరు నియోజకవర్గం ఇంచార్జ్ డాక్టర్ రామకృష్ణయ్య, గూడూరు నియోజకవర్గం చైర్మన్ బి సి విభాగం నాయకులు గుంటమడుగు సుబ్బురామరాజు, మాజీ రాష్ట్ర బిసి విభాగం నాయకులు చిరంజీవి, మైనారిటీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కరిముల్లా,రాష్ట్ర బిసి నాయకులు రావూరి బ్రహ్మయ్య,చిలుకూరి వేమయ,మస్తాన్ బాబు, సుధ, తదితరులు పాల్గొన్నారు.

కార్వేటినగరంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర - కార్వేటినగరం : కార్వేటి నగరంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఘనంగా తెలుగు భాషా దినోత్సవం ను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ వేషధారణలో పలువురిని ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా హెచ్ ఎం మద్రిశేఖర్ మాట్లాడుతూ తెలుగు భాష గొప్పతనాన్ని గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అందరినీ ఆకట్టుకున్న విద్యార్థిని అంజలి

విశాలాంధ్ర - కార్వేటినగరం : మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పార్టీ చేసిన తెలుగు భాషా దినోత్సవ సంద ర్భంగా తెలుగు వర్ణమాల కిరీట ధరణతో విద్యార్థిని అంజలి అంద రిని ఆకట్టుకుంది.

గూడూరును జిల్లా కేంద్రంగా చేయాలి

విశాలాంధ్ర - గూడూరు : నూతన జిల్లాల ఏర్పాటులో గూడూరు ను జిల్లా కేంద్రంగా చేయాలని గూడూరు బ్రిటిష్ కాలం నుండే డివిజన్ కేంద్రంగా ఉందని జిల్లా కేంద్రానికి కావాల్సిన అన్ని వనరులు ఉన్నా యని గూడూరు ఉపాధ్యాయ ఐక్యవేదిక సభ్యులు రవి వెల్లడిం చారు.గూడూరు పట్టణంలోని ఎంఈఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ప్లే కార్డులతో ఉపాధ్యాయులు కార్యక్రమం నిర్వహించారు .గూడూరు జిల్లా కేంద్రం చేయాలని నినాదాలు చేశారు. ఈ సంద ర్భంగా ఐక్య వేదిక సభ్యులు రవి మాట్లా డుతూ ఎన్నో సంవత్సరాలుగా నెల్లూరు జిల్లాలో ఉన్న గూడూరును వంద కిలోమీటర్ల దూరంలో ఉన్న తిరుపతి జిల్లాలో గత ప్రభుత్వంలో కలపడం జరిగిందని దీనివల్ల ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. ఇప్పుడు నూతన జిల్లాల ఏర్పాటులో గూడూరు జిల్లా కేంద్రం చేయాలని జిల్లా కేంద్రానికి కావాల్సిన అన్ని వనరులు ఉన్నాయని ప్రజల ఆకాంక్షను ప్రభుత్వం నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మోహన్‌దాస్,రవిచంద్ర పాల్గొన్నారు .

స్మార్ట్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు రెండో పట్టణంలోని గాంధీనగర్ సచివాలయం పరిధిలోని నాయి బ్రాహ్మణ కాలనీ, దండోరా నగర్, గాంధీనగర్ మెయిన్ ఏరియాలలో ఆంధ్రప్రదేశ్ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థలో నూతన విధానంలో రేషన్ కార్డులను స్మార్ట్ కార్డులుగా తయారు చేసి, పాత కార్డులతో పాటు క్రొత్త కార్డులు పంపిణీ చేయమని, గూడూరు శాసనసభ్యులు, పేద బడుగు బలహీన వర్గాల ఆశా కిరణం ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ ఆదేశాల మేరకు గాంధీ నగర్‌లో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు చేతులు మీదుగా, రెవిన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది ద్వారా పంపిణీ కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు ఏసుపాకు పెంచలయ్య గూడూరు డివిజన్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు రావూరు సురేంద్ర, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీపాదం ఉదయ్ కుమార్, అంకిరెడ్డి రమేష్ రెడ్డి, శ్రీ వర్ధన్ రెడ్డి, దాసరి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ

విశాలాంధ్ర-శ్రీకాహస్తి: జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వారిచే శ్రీకాళహస్తి డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్ర సిబ్బందికి డివిజనల్ స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాస్ కెవికె విస్తరణ శాస్త్రవేత్త శ్రీ రామ్ కుమార్ మాట్లాడుతూ రైతులు రైతు ఉత్పత్తి సహకార కేంద్రాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా సాగులో ఖర్చు తగ్గించుకోవడమే కాక అధిక దిగుబడులను మరియు లాభాలను పొందవచ్చని తెలియజేశారు రైతు ఉత్పత్తి సహకార కేంద్రాల వల్ల కలిగే ప్రయోజనాలను సిబ్బందికి వివరించారు. జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ సమీకృత వ్యవసాయ పద్ధతులను అమలు ఇప్పించినట్లయితే రైతు రైతుకు ఖర్చు తగ్గడమే కాక ఆదాయం పెరగడంతో పాటు పర్యావరణానికి హితం చేకూరుతుందని తెలియజేశారు. శ్రీకాళహస్తి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ రమేష్ మాట్లాడుతూ వ్యవసాయ శాఖలో అమలు అవుతున్న వివిధ పథకాలు పంట నమోదు ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డివిజన్ వ్యవసాయ అధికారులు వ్యవసాయ శాఖ సిబ్బంది మరియు జిల్లా వనరుల కేంద్రం ఏ ఈ ఓ రవి ప్రసాద్ పాల్గొన్నారు.

తెలుగు భాషారక్షణకు ప్రతిజ్ఞబూనుదాం

విశాలాంధ్ర-గంగవరం: తెలుగు భాషారక్షణకు ప్రతి ఒక్కరూ ప్రతిమ బూనాల్సిన సమయం ఆసన్నమైందని తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి అధ్యక్షుడు పి. తులసినాథం నాయుడు అన్నారు. శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని కీలపట్ల ప్రాథమిక పాఠశాలలో కవుల చిత్రపటాలతో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాష మరియు సాహిత్యం గొప్పతనాన్ని నేటి తరానికి తెలియజెప్పాలన్నారు. అదేవిధంగా నల్లగుట్లపల్లి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు తెలుగు భాషా పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భాస్కర రామారావు, పుష్ప ఉపాధ్యాయులు గురుమూర్తి, లోకేశ్వరి విద్యార్థులు పాల్గొన్నారు.

స్త్రీ శక్తి విజయోత్సవ సభకు సర్వం సిద్ధం

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండలం వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో నేడు చేపట్టే స్త్రీశక్తి పథకం విజయోత్సవ సభకు ఎంఎల్ఏ పులివర్తినాని ఆధ్వర్యంలో సర్వం సిద్ధం చేశారు. సభకు సంబంధించిన ఏర్పాట్లు పై కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలతో కలసి ఎమ్మెల్యే పులివర్తి నాని, పులివర్తి వినీల్ పరిశీలించారు. ఇప్పటికే సభా ప్రాంగణం, భోజన మండపం సిద్ధమైనప్పటికీ మిగిలిన పనులను త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కమిటీ చైర్మన్, సభ బాధ్యతలు స్వీకరించిన కూటమి ప్రభుత్వం నాయకులకు కార్యకర్తలకు వారు తెలిపారు. ఈ విజయోత్సవ సభ, ర్యాలీకి మహిళల సమీకరణ, సభ ప్రాంగణం ఏర్పాట్లు, భోజనం వసతి ఏర్పాట్ల పై వారితో కలిసి నాని, వినీల్ సమీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు చంద్రగిరి మండల అధ్యక్షులు బాలకృష్ణమూర్తి, తిరుపతి రూరల్ మండల అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గౌస్ బాషా, జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, ముడిపల్లి సురేష్ రెడ్డి, శ్రీధర్ నాయుడు, ఎం.కన్నయ్య నాయుడు, కె. వెంకట ముని, నాగరాజ నాయుడు, రామారావు కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల

ఎంపీడీవో వెంకటరత్నమ్మ

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం ద్వారా గ్రామాల అభివృద్ధికి నిధులు విడుదల అయ్యాయని ఎంపీడీవో వెంకటరత్నమ్మ తెలిపారు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ఎంపీ డీవో మాట్లాడుతూ మండలంలోని వెస్ట్ వరత్తూరు గ్రామంలో సుమారు 26 పనులకు 1 కోటి, 80 వేలు నిధులు విడుదలయ్యాయి, 19 పనులకు సుమారు 80 లక్షల రూపాయలు, 7 పనులకు 20 లక్షల 80 వేలు నిధులతో పనులు ప్రారంభించారు. తలారి వెట్టు గ్రామంలో 19 పనులకు ఒక్క కోటి రెండు లక్షల 20 వేలు ఈ రూపాయలు నిధులు పనులు చేపట్టారు. ఈ పనులు ఆర్. డబ్ల్యు, ఎస్, పనులు చేపట్టడానికి గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి ప్రధానమంత్రి ఆదర్శ గ్రామ యోజన పథకం తో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి అన్నారు.ఎస్సీ జనాభా అధికంగా ఉన్న గ్రామాలలో మౌలిక సదుపాయాలు, సామాజిక, ఆర్థిక, మరియు ఇతర అవసరాలను సమగ్రంగా అభివృద్ధి చేయడం కేంద్ర రాష్ట్రాల పథకాలను ఏకీకృతం చేయడం ద్వారా అవసరమైన నిధులు కేటాయించడం వాటి అమలు ద్వారా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందన్నారు.

రేషన్ డీలర్ల సమావేశం

విశాలాంధ్ర-పెనుమూరు: కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీకి మండలంలోని రేషన్ డీలర్ల సమావేశాన్ని నిర్వహించినట్లు తాసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం తాసిల్దార్ కార్యాలయం నందు ఏర్పాటుచేసిన డీలర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసినటువంటి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడానికి కోసం మండలంలో ఉన్నటువంటి డీలర్లను సచివాలయ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేసి రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఇంచార్జ్ కిషోర్ బాబు రేషన్ డీలర్లు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌కేఆర్ డిగ్రీ కళాశాలలో తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-గూడూరు: స్థానిక ఎస్.కె.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు డిపార్ట్మెంట్ అధ్యాపకురాలు డాక్టర్ ఝాన్సీ వాణి ఆధ్వర్యంలో తెలుగు కవి గిడుగు వెంకట రామమూర్తి జయంతిని పురస్కరించుకుని తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చెన్నూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ టీ.వీ. శ్రీధర్ ముఖ్య అతిథిగా పాల్గొని తెలుగు యొక్క గొప్పదనం, తెలుగు భాషలో మనం పొందే వివిధ రకాల సాహిత్యానందాలను విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. శివప్రసాద్ మాట్లాడుతూ సంభాషణకు, భావవ్యక్తీకరణకు తెలుగు ఎంతో మధురంగా ఉంటుందని, చాలామంది ప్రాచీన కవులు మొదలుకొని నేటి ఆధునిక కవుల వరకు ఎంతోమంది తెలుగు సాహిత్యానికి సేవ చేశారని అందులో గిడుగు రామ్మూర్తి చెప్పుకోదగిన వ్యక్తుల్లో ప్రముఖులని తెలియజేశారు. అనంతరం తెలుగు పాటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వై. శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పి.నారాయణ రాజు ఎన్.సి.సి. కోఆర్డినేటర్ మైమూన్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. విజయ మహేష్, రెడ్ రిబ్బన్ క్లబ్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.పీర్ కుమార్, ఐక్యుఏసి కోఆర్డినేటర్ డాక్టర్ కోటేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ శైలజ, భీమవరపు లక్ష్మి, శ్రీధర శర్మ, కిరణ్మయి, కృపా కరుణ వాణి, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మధురమైన మాతృభాషను కాపాడుకుందాం

విశాలాంధ్ర-పాకాల: మధురమైన మన మాతృ భాష తెలుగును కాపాడుకో వాల్సిన అవసరం ఎంతైనా ఉందని మొగరాల జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలిపారు. శుక్రవారం పాకాల మండలంలోని మగరాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సుమలత అధ్యక్షతన తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా కవి గిడుగు వెంకట రామమూర్తి తెలుగు భాషాభివృద్ధిలో భాగంగా తెలుగు భాషకు మరియు తెలుగు సాహిత్యానికి చేసిన సేవలను విద్యార్థులకు తెలియజేశారు. తెలుగు భాషపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకట సిద్దులు, ఆదికేశవులు, విమలా విక్టోరియా, నీరజ, బాబు, రామ్మూర్తి, సుల్తాన్, ప్రమోదిని, శైలజ, మోహనరావు, హరి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా నైపుణ్యం అవసరం

విశాలాంధ్ర-పాకాల: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలలో నైపుణ్యం కూడా చాలా అవసరమని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం పురస్కరించుకొని ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ అధ్యక్షతన క్రీడా విభాగం ఆధ్వర్యంలో క్రీడా దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ రమేష్ కుమార్ మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక ధృఢత్వం, మంచి ఆరోగ్యం పొందవచ్చునని కావున విద్యార్థులందరూ చదువుతోపాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంచుకొని ఆరోగ్యవంతంగా జీవించేందుకు ప్రయత్నించాలన్నారు. విద్యార్థులకు వివిధ క్రీడా పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ మాసల మణి క్రీడా విభాగం సమన్వయకర్త ఆదిశేఖర్ రెడ్డి అధ్యాపకులు ఈశ్వర్ బాబు, మహబూబ్ బాషా, ఢిల్లీ ప్రసాద్, రమణమ్మ విద్యార్థులు పాల్గొన్నారు.

పిల్లలు వినాయక చవితి సంబరాలు

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: కాలనీలలో పిల్లలు వినాయక చవితి సందర్భంగా కర్రలతో చిన్న టోల్ గేట్లు ఏర్పాటు చేసి, వాహనదారుల వద్ద విరాళాలు సేకరించిన నగదుతో చిన్నపిల్లలు ఆధ్యాత్మికంగా వినాయక చవితి వేడుకలను మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న నీర్పాకోట పంచాయితీలోని దాసు కాలనీలో శుక్రవారం చిన్నపిల్లలు వినాయక నిమజ్జన కార్యక్రమంలో పూజలో గణనాథ నామస్మరణలు 'ఓం గం గణపతయే నమః" వంటి గణేశ మంత్రాలను పిల్లలు నేర్చుకొని, వాటిని జపించడం ద్వారా వినాయకుడి అనుగ్రహాన్ని పొందుకున్నారు. ఈ కాలనీలో పిల్లలు హిందూ, ముస్లిం, క్రిస్టియన్, మతాలకు అతీతంగా స్నేహపూర్వకంగా చిన్న పిల్లలు వినాయక చవితిని ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ వేడుకలలో పిల్లలు వినాయకుడిని మండపాలను ఏర్పాటు చేసుకోని పూజలు చేపట్టారు. ఈ వేడుకలు పిల్లలకు సామాజిక బాధ్యత, బృంద స్ఫూర్తి, ఆధ్యాత్మిక అవగాహనను పెంపొందించుకున్నారు.

క్రీడలతో మానసిక వికాసం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: క్రీడలతో మానసిక ఉల్లాసం, వికాసం కలుగుతుందని నారాయణ ఇంగ్లీష్ మీడియం టెక్నో స్కూల్ ప్రిన్సిపాల్ జె.ఈశ్వరయ్య తెలిపారు. స్థానిక నారాయణ ఇంగ్లీష్ మీడియం టెక్నో స్కూల్లో శుక్రవారం క్రీడా దినోత్సవాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పలు విభాగాల్లో ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు పతకాలు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ప్రతి విద్యార్థికి చదువుతోపాటు ఆటలు ఎంతో కీలకమని ప్రిన్సిపాల్ తెలిపారు. ఆటలు విద్యార్థుల్లో శారీరక దారుఢ్యాన్ని, క్రమశిక్షణను పెంపొంది స్తాయని వివరించారు. ఏజీఎం శ్రీనివాసులు, ఆర్ఐ కిరణ్, ఉపాధ్యాయులు శివ పార్వతి, లత, సురేష్, కేదార్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జగన్‌ను కలసిన షేక్ సిరాజ్ బాషా

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని శుక్రవారం చెన్నైలో ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి షేక్ సిరాజ్ బాషా మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన్ను తిరుమల శ్రీవారి శేషవస్త్రంతో సన్మానించారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సోదరుడు సునీల్ రెడ్డి కుమారుడి నిశ్చితార్థ వేడుకలకు హాజరైన సందర్భంగా ఆయన్ను కలిసినట్లు సిరాజ్ బాషా తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర బీసీ విభాగం ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తల హరి ప్రసాద్, బీసీ విభాగం ప్రధాన కార్యదర్శి ఎన్. గంగాధరం యాదవ్, ఇలియాజ్ పాల్గొన్నారు.

ప్రైవేటు అంబులెన్స్ ఢీకొని మహిళ మృతి

విశాలాంధ్ర-పూతలపట్టు: తిరుపతి-బెంగళూరు ఆరు లైన్ల జాతీయ రహదారిలో కాణిపాకం సమీపంలో తిరువనం పల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం హైవే పనులు చేస్తున్న కార్మికు రాలు చిగర పల్లెకు చెందిన ప్రమీల (40) మహిళను ఢీకొన్న తిరుపతి నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న ప్రైవేటు అంబులెన్స్ తునా తునకలై రోడ్డుపై పడి ఉన్న మృతదేహం సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదం జరిగిన ఘటన తీరును పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి కాణిపాకం ఎస్సై నరసింహ యాదవ తరలించారు.

చంద్రగిరి ఎమ్మెల్యేని కలిసిన అమెరికా మంత్రి

విశాలాంధ్ర-తిరుపతి కలెక్టరేట్: చంద్రగిరి నియోజక వర్గం, తిరుపతి రూరల్ మండలం, తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ని చంద్రగిరి మహిళా నాయకురాలు లంకెళ్ల లలిత కుమారుడు, ఎన్ఆర్ఐ అమెరికా విన్స్ కాన్ స్టేట్ మంత్రి లంకెళ్ళ బద్రీనాథ్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. లంకెళ్ళ బద్రీనాథ్ ను ఎమ్మెల్యే పులివర్తి నాని శాలువాతో సత్కరించారు. అనంతరం పలు విషయాల పై ఇరువురు చర్చించుకున్నారు. చంద్రగిరిలో పుట్టి ఇక్కడ చదివి అమెరికా రాష్ట్ర దేశంలో విన్ స్కాన్ రాష్ట్రంలో గెలిసి నాలుగు శాఖలకు మంత్రి కావటం తమకెంతో గర్వంగా ఉందని ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.ఎమ్మెల్యే పులివర్తి నాని చంద్రగిరి నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పనులను బద్రీనాథ్‌కు తెలిపారు. జన్మభూమి అభివృద్ధికి చంద్రగిరిని ఇంతటి అభివృద్ధి పథంలో నడిపించే మీకు తామంతా అండగా ఉంటామని బద్రీనాథ్ ఎమ్మెల్యే నానితో అన్నారు.

స్మార్ట్ రేషన్ కార్డులు డీలర్లకు అందజేసిన తాసిల్దార్

విశాలాంధ్ర-గుడిపాల: కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేయడానికై మండలంలోని రేషన్ డీలర్లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసినట్లు తాసిల్దార్ పి.శ్రీనివాసులు తెలిపారు. గుడిపాల మండలానికి కావలసిన స్మార్ట్ కార్డులు 12504 పూర్తిస్థాయిలో అందాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ "ప్రతి అర్హులైన కుటుంబానికి ప్రభుత్వం నూతన రేషన్ స్మార్ట్ కార్డులు అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంది. మండలంలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లు, వి.ఆర్.ఓ. సిబ్బందితో కలిసి సమావేశపరిచి, వారి ద్వారా వినియోగదారులకు కార్డులను సకాలంలో అందజేయడానికి ఏర్పాట్లు చేపట్టాం. దీని వలన ప్రజలకు రేషన్ సరుకులు పొందడంలో మరింత పారదర్శకత, సౌలభ్యం కలుగుతుంది" అని తెలిపారు. రేపటి నుండి మండల వ్యాప్తంగా వినియోగదారులకు డీలర్ల ద్వారా స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన వివరించారు. అలాగే కార్డుల పంపిణీ సమయంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారుల పర్యవేక్షణలో డీలర్లు వినియోగదారులకు అందజేయాలని తాసిల్దార్ సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ నూతన స్మార్ట్ కార్డులు ఆధునిక సాంకేతికతతో రూపొందించబడినందున, లబ్ధిదారులకు మరింత ఉపయోగకరంగా ఉండనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోలా ఆనంద్ ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: విజయవాడలోని బీజేపీ కార్యాలయంలో జాతీయ ప్రధాన కార్యదర్శి శివ ప్రకాష్, రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, రాష్ట్ర సంఘటన మంత్రి మధుకర్ సమక్షంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కోలా ఆనంద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన మాట్లాడుతూ తనకు అవకాశం కల్పించిన కేంద్ర పెద్దలకు, రాష్ట్ర ప్రజలకు, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు సామంచి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-తడ: తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా తడ మండలంలోని పాఠశాలల్లో మాతృ భాషా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. అండగుండాల మోడల్ ప్రైమరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు రఘురామయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు సాంప్రదాయ వేషధారణ తో వచ్చిన పిల్లల చే గిడుగు రామమూర్తి చిత్ర పటాన్ని గీయించి తెలుగు బాషా యొక్క ఔనత్యం గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థులచే పలుకుబడులు, సామెతలు, పొడుపు కథలు గురించి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నీలి సుజాత ఎస్ఎంసి చైర్మన్ మోహన్ ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. తడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయిని హరిత గారి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నెమిలేటి కట్టన్న ముఖ్యఅతిథిగా పాల్గొని తెలుగు వ్యవహార శైలికి కృషిచేసిన గిడుగు పిడుగు రామ్మూర్తి సేవలను కొనియాడారు. అనంతరం విద్యార్థులకు నిర్వహించిన పోటీ పరీక్షల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు భాష ఉపాధ్యాయుడు చెంగయ్య, రమేష్, ఉపాధ్యాయిని సుజాతమ్మ కళ్యాణి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మేజర్ ధ్యాన్ చంద్ 100 సంవత్సరాల సంబరాలు

విశాలాంధ్ర-తిరుపతి: స్థానిక శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ నందు జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా కేల్ రత్న మరియు పద్మ భూషణ్ అవార్డు గ్రహీత మేజర్ ధ్యాన్ చంద్ పుట్టినరోజు సందర్భంగా తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ తిరుపతి సెట్విన్ మరియు తిరుపతి స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తిరుపతి ఒలంపిక్ అధ్యక్షులు డాక్టర్ ఎలమంచిలి ప్రవీణ్ సెట్విన్ సీఈవో మోహన్ కుమార్ తిరుపతి జిల్లాస్పోర్ట్స్ అథారిటీ ఎన్ శశిధర్ విగ్రహానికి పూలమాలన్ని వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఒలంపిక్ అధ్యక్షులు ప్రవీణ్ మాట్లాడుతూ వరుసగా 1928, 1932, 1936 మూడు ఒలంపిక్ క్రీడలలో మూడు పర్యాయాలు స్వర్ణ పతకం సాధించడంలో కీలక పాత్ర పోషించిన ఆయన సేవలు చిరస్మరణీయం. అందుకు భారత ప్రభుత్వం ఆయన సేవలను గుర్తించి ఆయన పుట్టినరోజుని జాతీయ క్రీడా దినోత్సవంగా ప్రకటించడం హర్షనీయం అని అన్నారు. ఆయన పుట్టి ఈరోజుతో సరిగ్గా 100 సంవత్సరాలు పూర్తి అవుతుందని అన్నారు. అనంతరం రాష్ట్రస్థాయిలో క్రీడల్లో రాణించిన క్రీడాకారులకు సెట్విన్ సీఈఓ మోహన్ కుమార్ మరియు తిరుపతి డిస్టిక్ స్పోర్ట్స్ అథారిటీ టి.శశిధర్ మొమెంటులో అందించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీధర్ కోశాధికారి.సాయికుమార్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్ శివప్రసాద్, ఎన్ఐ ఎస్ శిక్షకులుగోపి, పి.వినోద్, హిందూజా, బి.సాయి సుమతి, ఆది, హరి, ప్రేమ్ నాథ్, టైక్వాండో అసోసియేషన్ గోపి నాయుడు, ఫుట్ బాల్ అసోసియేషన్ నుండి రెడ్డప్ప, బాక్సింగ్ అసోసియేషన్ నుండి కైలాష్, సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

గంగమ్మ గుడి జెడ్.పి హైస్కూల్‌లో తెలుగు భాష దినోత్సవం

విశాలాంధ్ర-ఎస్.ఆర్.పురం: మండలంలోని గంగమ్మ గుడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం కార్యక్రమాలు ఉత్సాహభరితంగా, అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయురాలు కళావతి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ భాష తెలుగు అనేది ప్రాచీన చరిత్ర, సుసంపన్నమైన సాంప్రదాయం కలిగిన మహోన్నత భాష. ద్రావిడ, సంస్కృత ప్రభావాలను ఆవిష్కరించుకున్న మన తెలుగు భాషను గౌరవించడం ప్రతి విద్యార్థి కర్తవ్యము. మాతృభాషను ప్రేమించాలి కానీ పరభాషను ద్వేషించకూడదు అని పిలుపునిచ్చారు. క్రీడల ప్రాముఖ్యతను వివరించిన ఆమె చిన్న వయసులోనే పట్టుదలతో కృషి చేస్తే మేజర్ ధ్యాన్ చంద్ లాంటి గొప్ప క్రీడాకారులుగా ఎదగవచ్చు. క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా, క్రమశిక్షణ, జట్టు భావన, విజయవంతమైన జీవితానికి పునాది వేస్తాయి" అని విద్యార్థులను ఉత్సాహపరిచారు. తరువాత విద్యార్థుల మధ్య 100 మీటర్ల పరుగు పందెం, వాలీబాల్, త్రోబాల్ వంటి పోటీలు ఉత్సాహంగా జరిగాయి. విజేతలకు బహుమతులు అందజేయడం జరిగింది. విద్యార్థులు తెలుగుదనాన్ని ప్రతిబింబించే సాంప్రదాయ దుస్తులతో హాజరై, ఆకట్టుకునే సాంస్కృతిక కార్యక్రమాలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు చంద్రశేఖర్, వ్యాయామ దర్శకుడు ఎం. లోకనాథం, ఉపాధ్యాయులు బాలాజీ, బాబు, పద్మశ్రీ, సత్య, జానకిదేవి, సరోజమ్మ, ప్రసన్నకుమారి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు వెలుగులతో తెలుగు నేల వర్ధిల్లాలి

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: తెలుగు వెలుగులతో తెలుగు నేల వర్ధిల్లాలని టీడీపీ రాష్ట్ర బీసీ విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి ఉమేష్ రావు అన్నారు. పట్టణంలోని ఎన్టీఆర్ నగర్‌లో గల పురపాలకసంఘ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో తెలుగు భాష దినోత్సవాన్ని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషాభివృద్ధికి ఉపయోగపడే గ్రంథాలను వారికి ఆయన అందజేశారు. ఆయన మాట్లాడుతూ గ్రంథ రచన అంటే గ్రాంథిక భాషలోనే రాను ఆ రచనలు పండితులకే తప్ప సాధారణ ప్రజలకు అర్థం కాని రోజుల్లో గిడుగు వెంకట రామమూర్తి ఉద్యమ ఫలితంగా వాడుక భాషలోనే రచనలు చేసుకుని నేడు మనమంతా చదువుతున్నామన్నారు. మాతృభాషను ఎవరూ సక్రమంగా నేర్చుకుంటారో వారికి ఇతర భాషలపై కూడా పట్టు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దశరదాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమసంఘం కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల రవి, తంగేళ్లపాలెం సింగిల్ విండో చైర్మన్ భీమాల భాస్కర్ ముదిరాజ్, నాయకులు వజ్రం కిషోర్,సయ్యద్ చాంద్బాషా, కోట చంద్రశేఖర్, మురళీనాయుడు, మణి, సంజాకుల మురళీకృష్ణ, భగత్, కృష్ణమూర్తి, మహ్మద్, భాస్కర్, ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శాస్త్రోకంగా విజయ గణపతి హెూమం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా పట్టణంలోని 23వ వార్డు నందు టిడిపి నాయకులు మాజీ కౌన్సిలర్ నాగమల్లి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయ గణపతి విగ్రహం నందు శుక్రవారం వేద పండితులు, అర్చకులు నడుమ శాస్త్రోకంగా విజయ గణపతి హెూమం నిర్వహించారు. అనంతరం పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులకు సుమారు 500 మందికి అన్న ప్రసాద వితరణ చేశారు. అనంతరం విజయ గణపతి హెూమంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏటా 23 వార్డు నందు వినాయక చవితి సందర్భంగా విగ్రహ ఏర్పాటు సేవా కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితగా వస్తుందని విఘ్నాలు తొలగించి విజయాలు చేకూర్చే వినాయక స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రంగనేని చెంచయ్య నాయుడు, ఉమేష్, వజ్రం కిషోర్, మునిరాజు యాదవ్, వినయ్, బాలాజీ రెడ్డి,బిజెపి నాయకులు పాల్గొన్నారు.

చిత్తూరులో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-చిత్తూరు: జిల్లా కేంద్రమైన చిత్తూరు నగరంలో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో ఈ వేడుక జరిగాయి. ఈ సందర్భంగా తెలుగు భాషకు ఎనలేని కృషిచేసిన గిడుగు వెంకట రామ్మూర్తి సేవలను పలువురు కవులు రచయితలు వక్తలు కొనియాడారు. ఈ సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రచయితల సంఘం ప్రతినిధులు పలువురు కవులు , రచయితలు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

కోలాహలంగా శోభాయాత్ర..

విశాలాంధ్ర-వి.కోట: వినాయక చవితి పండుగను పురస్కరిం చుకుని మండల కేంద్రంలోని వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన విగ్రహాలతో ఊరేగింపును శుక్రవారం కోలాహలంగా శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ నుండి బయలు దేరిన ఉత్సవ మూర్తులు భక్తులకు దర్శనమిస్తూ.. పట్టణ ప్రధాన రహదారిపై అంబేద్కర్ సర్కిల్ చేరుకొని అనంతరం వేణుగోపాల స్వామి వీధి నుండి ఎగువ వీధి మీదుగా తిరిగి జాతీయ రహదారి పై నుండి పత్రపల్లి చెరువు చేరుకొన్నాయి. అనంతరం గ్రామ పంచాయతీ నుండి సర్పంచ్ లక్ష్మమ్మ, సర్పంచ్ తనయుడు పి. ఎన్. నాగరాజు నిమజ్జనాల కోసం ప్రత్యేక క్రేన్ ను ఏర్పాటు చేయడమే కాకుండా దగ్గర ఉండి విగ్రహాలను నిమజ్జనాలను పర్యవేక్షిం చారు. నిమజ్జనాలు శుక్రవారం కావడంతో నిమజ్జనాల ఊరేగింపు కార్యక్రమం ఆద్యంతం పోలీసుల పర్యవేక్షణ లో జరిగింది. స్థానిక సిఐ సోమశేఖర్ రెడ్డి ముందస్తు ప్రణాళికతో సిబ్బందిని నియమించి అటు ట్రాఫిక్ తో పాటు ఇటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి భద్రత నడుమ నిమజ్జనాల కార్యక్రమం ప్రశాంతంగా నిర్వహించారు. పోలీసుల పర్యవేక్షణ, పనితీరు ను పలువురు అభినందించారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి చట్టాలు సరిపోవు

- వెనుకబడిన వర్గాల అభివృద్ధి కోసం విద్యా, ఉపాధి, నైపుణ్యం వైపు దృష్టి పెట్టాలి
- ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ల జాతీయ సదస్సులో పూతలపట్టు శాసనసభ్యులు

విశాలాంధ్ర-పూతలపట్టు: ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం చట్టాలు సరిపోవని, వాటి గ్రామ స్థాయిలో అమలు చేయాలని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ కోరారు. ఒడిశా రాష్ట్రం, భువనేశ్వర్‌లోని లోక్ సేవ భవన్ కాన్వెన్షన్ సెంటర్‌లో శుక్రవారం ప్రారంభమైన ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ల జాతీయ సదస్సులో పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ పాల్గొన్నారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా లోక్‌సభ స్పీకర్ డాక్టర్ ఓమ్ బిర్లా, ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మజ్జి, కేంద్ర మంత్రులు ధర్మేంద్ర ప్రధాన్, జువాల్ ఓరం, రాజ్యసభ ఉపాధ్యక్షుడు హరివంశ్ నారాయణ సింగ్, ఎస్సీ/ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్మన్ ఫగన్ సింగ్ కులస్తే, ఒడిశా అసెంబ్లీ స్పీకర్ సురమా పెఢీ, ఒడిశా గవర్నర్ హరిబాబు కంభంపాటి తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో దేశవ్యాప్తంగా ఉన్న పలు రాష్ట్రాల ఎస్సీ/ఎస్టీ కమిటీ చైర్మన్లు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులు, అధికారులు హాజరై వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలు, సమస్యల పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీమోహన్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి కోసం కేవలం చట్టాలు సరిపోవు.. వాటిని గ్రామ స్థాయికి తీసుకువెళ్లే కృషి అవసరమని ఆయన కోరారు. వెనుకబడిన వర్గాలు అభివృద్ధి సాధించాలంటే విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయం... ఈ నాలుగు రంగాల్లో ప్రభుత్వం మరింత దృష్టి పెట్టాలని... వెనుకబడిన వర్గాలు ముందుకు రావడమే నిజమైన దేశ అభివృద్ధి అని ఆయన అన్నారు. స్థానిక సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించడం వల్ల పథకాల అమలులో సమన్వయం ఏర్పడుతుందని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్ అభిప్రాయపడ్డారు.

సీఎం పర్యటన విజయవంతం చేయండి

విశాలాంధ్ర-రామకుప్పం: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన సొంత నియోజకవర్గ మైన కుప్పంలో రెండు రోజుల పర్యటన నిమిత్తం శుక్రవారం మరియు శనివారం హంద్రీనీవా జలాలను కుప్పానికి తరలించేందుకు అహర్నిశల కృషి చేశారని కుప్పం ప్రాంతానికి హంద్రీనీవా జలాలు తీసుకురావడంతో కుప్పం ప్రాంత ప్రజలతో కలిసి ఆ సంతోషాన్ని పంచుకోవాలనే ఉద్దేశంతో హంద్రీనీవా జలాలను కర్పూర హారతు లతో స్వాగతం పలకనున్నారని ఈ కార్యక్రమానికి విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మునస్వామి, మాజీ వైస్ ఎంపీపీ భార్గవి చిన్నికృష్ణ, నియోజకవర్గ రైతు సంఘం అధ్యక్షులు చలపతి, మాజీ సర్పంచ్‌లు సీతాపతి, మహమ్మద్ రఫీ, రామకృష్ణప్ప, బాలు, సుబ్రి, మంజునాథ్, సురేష్, శంకరప్ప, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

కేజీబీవీ పాఠశాలలో స్పోర్ట్స్ డే, తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-బైరెడ్డిపల్లి: బైరెడ్డిపల్లి మండల కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం వారిచే జాతీయ స్పోర్ట్స్ డే తెలుగు భాషా దినోత్సవం ఘనంగా జరుపుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఎస్ఓ స్వరూప ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ధ్యాన్చంద్ హాకీ క్రీడకు చేసినటువంటి సేవలను వారు కొనియాడారు. భారతదేశాన్ని కీర్తి పతాకంలో నిలబెట్టినటువంటి హాకీ దిగ్గజ క్రీడాకారుడు ధ్యాన్చంద్ పుట్టినరోజును ఆగస్టు 29న క్రీడా దినోత్సవంగా నిర్వహించుకోవడం జరుగుతున్నదని, గిడుగు రామమూర్తి సేవలను గుర్తించి ఆయన జ్ఞాపకార్థం తెలుగు భాషా దినోత్సవం జరుపుకుంటున్నామని, ఈ సందర్భంగా వారు తెలియజేశారు. తెలుగు భాష ఔన్నత్యం గురించి జీవితంలో స్పోర్ట్స్ యొక్క విలువల గురించి ఉపాధ్యాయులు తెలపడం జరిగినది ఈ సందర్భంగా ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను నిర్వహించి, వక్తృత్వపు పోటీలను కూడా నిర్వహించడం జరిగినది.

పారిశుద్ధ్యానికే ప్రాధాన్యత ఇవ్వాలి

విశాలాంధ్ర-వెదురుకుప్పం: పారిశుద్ధ్యానికే ప్రాధాన్యత ఇవ్వా లని గ్రామాల్లో తగుచర్యలు చేపట్టాలని ఎంపిడిఓ పురుషోత్తం అన్నారు. శుక్రవారం మండలం లోని పాతగుంట పంచాయితీలో జరుగుతున్న ఇంటింటికీ చెత్త సేకరణ కార్యక్రమంను పరిశీలిం చారు. ఈ క్రమంలో ఓహెచ్ఎస్ ఆర్ ట్యాంక్ క్లీనింగ్, క్లోరినేషన్, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంకుల పరిసరాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు వేగవంతం చేయాలని అన్నారు. ఎస్ డబ్ల్యు పిసి షెడ్ లో వ్యర్థాల నిర్వహణ, వర్మి కంపోస్ట్ తయారీ కార్యక్రమాలను, జాతీయ ఉపాధి హామీ పనుల్లో భాగంగా నిర్మిస్తున్న ప్రత్యామ్నాయ కందకాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, సంక్షేమ సహాయకుడు బాలిరెడ్డి, ఇంజనీరింగ్ సహాయకురాలు బేబీ, ప్రజాప్రతినిధులు, హరిత రాయబారులు పాల్గొన్నారు.

అందరూ ఆరోగ్యంగా జీవించాలి

విశాలాంధ్ర-పూతలపట్టు: ఆకనాబట్టు గ్రామపంచా యతీ కార్యాలయంలో ఐసిటిసి మొబైల్ క్యాంప్ జరిగినది. 104 క్యాంపు జరిగినది. ఐసిటిసి క్యాంపు నందు హెచ్ఐవి ఆర్‌పిఆర్ హెచ్‌బిఎస్ ఏజి. హెచ్‌సివి. బిపి షుగర్ మరియు జనరల్ చేయబడినది సుమారు 48 మంది పాల్గొన్నారు. 105 మందికి షుగర్ మాత్రలు ఇవ్వడం జరిగినది 135 మందికి బీపీ చెక్ అప్ చేయడమైనది. ఈ కార్యక్రమంలో డాక్టర్ అరవింద్ మెడికల్ ఆఫీసర్ మనోజ్ డియో మాధవి ఎంఎల్ హెచ్ కే అశోక్ కుమార్ ఎమ్ఐ సిటిసి శోభ కౌన్సిలర్ ఏఎన్ఎం లతజ ఏఎన్ఎం సునీతసచివాలయం ఏఎన్ఎం రాధా ఆశ వర్కర్లు రీటా, సర్పంచ్ ఎమ్మెస్ మనీ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర-రేణిగుంట: రేణిగుంట మండలంలోని పలు కుటుంబాలకు శ్రీకాళహస్తి నియోజకవర్గపు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాతృమూర్తి బొజ్జల బృందమ్మ శుక్రవారం సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా పేదలకు చెక్కులు ఇస్తుంటే వాళ్ల కళ్ళల్లో ఆనందాన్ని చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. ఇప్పటివరకు ఒక కోటి 80 లక్షల వరకు సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేస్తామన్నారు. అంతేకాకుండా రేణిగుంట మండలంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముని చంద్రారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాషా, నాదముని రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ముక్కంటి అన్నదానానికి విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన సుబ్రమణ్యం, జయలక్ష్మమ్మ దంపతులు శుక్రవారం రూ.50,001 విరాళంగా అందజేశారు. ఆలయ ఏఈవో మోహన్ ఈ విరాళం స్వీకరించారు. దాతలకు కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ఘనంగా విఘ్నేశ్వరుని నిమజ్జోత్సవాలు

విశాలాంధ్ర-కోట: వినాయకచవితి పర్వదిన సందర్భంగా వినాయక విగ్రహాలను ప్రతిష్ఠించి మూడవరోజు కావటంతో నిమజ్జన కార్యక్రమాలు మండలంలోని పలుగ్రామాలలో శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విఘ్నేశ్వరుని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. అలాగే ఉట్టికొట్టే కార్యక్రమం నిర్వహించారు. బాణాసంచా వేడుకలతో మేళ, తాళాలు, డప్పుల మోతలతో యువత కేరింతలు కొడుతూ స్వామివారిని ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై ఉంచి పురవీధులలో ఊరేగించారు అనంతరం తూపిలిపాళెం సముద్రతీరానికి తీసుకువెళ్లి నిమజ్జనం చేశారు.

మహిళ ఆత్మహత్యా యత్నం

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని ఎలకుంట్ల పంచాయతీ అదే గ్రామానికి చెందిన కృష్ణప్ప భార్య లీలావతి (42) భర్త రెండేళ్ల క్రితం చనిపోవడంతో బతలాపురం గ్రామం నుంచి పుట్టినిల్లు ఎల్లకుంటలోని జీవనం గడిపేది. ఆమెకు ఇద్దరు బిడ్డలు. పెద్ద కుమారుడు హైదరాబాదుకు వెళ్లాడు. గ్రామంలో చిన్న కొడుకుతో కలిసి జీవనం గడిపేది. కానీ తనలో తానే మాట్లాడుకుంటూ మతిస్థిమితం లేకుండా ఒంటరితనంతో తిరుగుతూ శుక్రవారం పెట్రోల్ పోసుకొని నిప్పుటించుకోగా స్థానికులు గమనించి 108 ద్వారా మదనపల్లి గవర్నమెంట్ హాస్పిటల్‌కు చేర్చారు. పరిస్థితి విషమించడంతో తిరుపతి రుయా వైద్యశాల తరలించారు. సంఘటన స్థలానికి స్థానిక ఎస్సై తన సిబ్బందితో వెళ్లి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-నాయుడుపేట: పట్టణంలో అమరగార్డెన్‌లో నివాసం ఉన్న హంసావేణమ్మ (60) వృద్ధురాలు రాత్రి ఆకస్మిక గుండెపోటుతో మృతి చెందారు. ఆమె అంత్యక్రియలకు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకున్న నాయుడుపేట బలిజ కులస్తులు స్పందించి మానవత్వంతో ఆమె అంత్య క్రియలకు సాయానికి ముందుకు రావడం జరిగింది. ఇందులో భాగంగా పట్టణంలో ఉన్న కొంత మంది బలిజ కులస్తులు అందించిన సాయానికి ఆమె మనవరాలు వందన కు అందజేశారు. ఈ కార్యక్రమంలో నైనప్పగారి. ఏవీ కుమార్, మునుబోలు కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఎంపీకి కేసుల నుండి విముక్తి కలగాలని పూజలు

విశాలాంధ్ర-చౌడేపల్లి: ఎంపీ మిథున్ రెడ్డిపై తప్పుడు కేసుల నుండి విముక్తి కలగాలని రాష్ట్ర విద్యార్థి విభాగం తరపున చౌడేపల్లి శ్రీ అభీష్టద మృత్యుంజేశ్వర స్వామివారి ఆలయంలో గురువారం ఉదయం 101 టెంకాయలు కొట్టి, ప్రత్యేక అభిషేక పూజలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా పార్టీ చిత్తూరు జిల్లా ఉపాధ్యక్షులు, మండల జడ్పిటిసి దామోదర్ రాజు, పార్టీ మాజీ మండల అధ్యక్షులు, మాజీ ఎంపీపీఅంజిబాబు, మండల ఉపాధ్యక్షులు నరసింహ రెడ్డి యాదవ్, మాజీ ఎంపీపీ రెడ్డి ప్రకాష్, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి ఉదయకుమార్ రెడ్డి, సర్పంచుల సంఘ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పార్టీ గ్రీవెన్స్ కార్యదర్శి పవన్ కుమార్ విచ్చేసారు ఈ కార్యక్రమంలో రాజా రెడ్డి, నవీన్ కుమార్ రెడ్డి హరీష్ రాయల్, బాగ్యాలత హరి రామబాణం శ్రీనివాసులు చరణ్ రెడ్డి, ప్రమోద్ రెడ్డి వెంకటరమణ రెడ్డి షేర్ ఖాన్, సనాఉల్లా, చాంద్ బాషా, నాగేంద్రా, మంజు నాథ్ గోపి రాంకీ హరి గంగాధర్, హరి వినోద్, మల్లికార్జునా, గోవర్ధన్ గణేష్ తదితర నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలలోని ఎస్సీవీ ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాలలో గిడుగు రామమూర్తి జయంతిని పురస్కరించుకుని శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. తెలుగు ప్రధాన ఆచార్యులైన సంక్రాంతి రాజేంద్రుడు గిడుగు రామమూర్తి పంతులు బాల్యం, ఉద్యోగం, జీవన విధానం, తెలుగు భాష కొరకు ఆయన శ్రమించిన విధానం, సవర భాష పరిస్థితులు, లిపి వ్యాకరణం, వందేళ్లకు పూర్వం, ప్రస్తుత పరిస్థితులు తెలుగులో ఏ విధంగా ఉన్నాయో ఉదాహరణలతో వివరించారు. కో-ఆర్డినేటర్ బాపనయ్య మాట్లాడుతూ... వివిధ రకాల్లో ఉన్న పాటలలో లయ, శృతి గురించి వివరించారు. వ్యాస రచన, వకృత్వ పోటీ నిర్వహించి...విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వామిత్వతో ఆస్తి యాజమాన్య ధ్రువీకరణ పత్రాలు

విశాలాంధ్ర-గూడూరు: స్వామిత్వ కార్యక్రమం ద్వారా గ్రామ కంఠాల్లో ఉండే ఇళ్లకు ఆస్తి యాజమాన్య ధ్రువీకరణ పత్రాలను అందించనున్నట్లు జిల్లా పంచాయతీ అధికారిణి సుశీలారాణి తెలిపారు. గూడూరులోని ఎంపీడీఓ కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం గూడూరు, చిల్లకూరు, కోట మండలాల ఎంపీడీఓలు, డిప్యూటీ ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, సర్వేయర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఫేజ్-2 కింద జిల్లాలో 400 గ్రామాలు ఎంపికయ్యాయని, ఆరు నెలల్లో రెవెన్యూ గ్రామాల్లో సర్వే పూర్తి చేసి క్యూజీఐఎస్ సాఫ్ట్వేర్ లో వెక్టరైజేషన్ ప్రాపర్టీ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గూడూరు ఎంపీడీఓ మధుసూదన్రావు, డిప్యూటీ ఎంపీడీఓ మోహన్, కోట ఇన్చార్జి ఎంపీడీఓ వేణు, చిల్లకూరు ఇన్చార్జి డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసులు, స్వామిత్వ జిల్లా నోడల్ అధికారి ఎం.రాజశేఖరరెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

హ్యాట్రిక్ సాధించిన వ్యాయామ ఉపాధ్యాయుడికి అభినందనలు

విశాలాంధ్ర-పుత్తూరు: జాతీయ క్రీడా దినోత్సవం లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహించిన 'స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్' అవార్డులలో వరుసగా మూడవసారి వడమాల పేట పిఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజయం సాధించారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతి సంవత్సరం ప్రతి జిల్లా నుండి ఆ విద్యా సంవత్సరంలో పాఠశాలల క్రీడలలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థుల ప్రతిభ ఆధారంగా ఐదు పాఠశాలలకు 'స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్స్ లెన్స్' అవార్డులను ప్రధానం చేస్తారు. 2024- 25 విద్యా సంవత్సరానికి పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వడమాలపేట 57 మంది రాష్ట్రస్థాయిలో ఒక విద్యార్థి జాతీయ స్థాయిలో పాల్గొని ప్రతిభ కనబరచడం ద్వారా 222 పాయింట్లు సాధించి మూడవ స్థానాన్ని దక్కించుకుంది. గతంలో 2022-23 విద్యా సంవత్సరంలో 97 పాయింట్ లతో ఐదవ స్థానంలో నిలిచి, 2023-24 విద్యా సంవత్సరంలో 178 పాయింట్ల తో మూడో స్థానంలో నిలిచింది. వరుసగా మూడు విద్యాసంవత్సరాలలో స్కూల్ ఆఫ్ స్పోర్ట్స్ ఎక్సెన్స్ అవార్డు (క్రీడా ప్రతిభ అవార్డు) జాతీయ క్రీడా దినోత్సవం 2025, ఆగస్టు 29న అందుకోవడం ఆనందంగా ఉందని ప్రధానోపాధ్యాయురా లు కరుణానవనీతం తెలిపారు. అందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయులు చంద్ర శేఖర్ రాజు ను అభినందించారు. సహకరించిన ఉపాధ్యాయిని ఉపాధ్యాయులను మరియు తల్లిదండ్రులను కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులు పోటీ తత్వాన్ని అలవర్చుకొని రాబోయే విద్యా సంవత్సరంలో కూడా మంచి క్రీడా ఫలితాలను సాధించాలని ప్రధానోపాధ్యాయులు కోరారు.

మానవుడు సృష్టించుకున్న స్వరమే భాష

విశాలాంధ్ర-కార్వేటినగరం: భాష అన్నది దేవుడిచ్చిన వరం కాదని తమ భావాలు ప్రకటించడానికి మనిషి సృష్టించుకున్న స్వరమని డి.ఎం.పురం హెచ్.ఎం నాథముని రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఆధునిక తెలుగుభాష ఉద్యమ వైతాళికుడు గిడుగు వేంకట రామమూర్తి జయంతి జాతీయ తెలుగు భాషా దినోత్సవం మరియు జాతీయ క్రీడా దినోత్సవం హాకీ మాంత్రికుడు ధ్యాన్ చంద్ జయంతి ఘనంగా నిర్వహించారు.వాడుక భాషలోనే రచనలు చేయాలని శాస్త్ర సాంకేతికత సామాన్యులకు చేరాలని గిడుగు చేసిన ఉద్యమ చరిత్రని తెలుగు భాషా ఉపాధ్యాయురాలు కలై వాణి విద్యార్థులకు వివరించారు.విద్యార్థి దశ నుండే క్రీడలలో మంచి నైపుణ్యం ప్రదర్శిస్తూ బలమైన శరీరం దృఢ మైన మనసు కలిగి చదువులో రాణిస్తూ గొప్ప స్థాయికి ఎదగాలని వ్యాయామ ఉపాధ్యాయులు కిషోర్ కుమార్ విద్యార్థులకు సూచించారు. తెలుగుదనం ఉట్టిపడేలా విద్యార్థులు ప్రదర్శించిన భువన విజయం,పరమానందయ్య శిష్యుల కథ నాటికలు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.తెలుగు అక్షర కిరీట ధారణతో విద్యార్థినీ అంజలి చేసిన తెలుగుభాష గొప్పదనం నృత్య ప్రదర్శన అలరించింది. పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు విద్యార్థులకు విందు భోజనం మరియు క్రీడలు, వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖనం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, ఢిల్లి బాబు, రాములు, వ్యాయమ సంచాలకులు కిషోర్ కుమార్, రంజిత్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. హాకీ మాంత్రికుడైన మేజర్ ధ్యాన్ చంద్ జన్మదినం సందర్భంగా ఈ వేడుకలు చేశారు. ఇందులో భాగంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దీనదయాల్, ఐక్యూఏసీ కో-ఆర్డినేటర్ డాక్టర్ మాలతి గాబ్రియల్, ఫిజికల్ డైరెక్టరు నరసింహారావు, జువాలజీ విభాగాధిపతి శైలజ, కామర్స్ విభాగాధిపతి కుమారి సాహితీ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో తెలుగు భాష దినోత్సవం

విశాలాంధ్ర-పుత్తూరు: తెలుగు భాషతో పాటు ఇతర భాషలు నేర్చుకోవడంలో తప్పు లేదని, తెలుగు భాషకు బదులుగా ఇతర భాషలు నేర్చుకోవడం అంటే జన్మనిచ్చిన తల్లికి అన్యాయం చేసినట్లేనని డాక్టర్ బి. చంద్రమౌళి అన్నారు. శుక్రవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల, పుత్తూరులో తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామ్మూర్తి జయంతి వేడుకలు జరిగాయి. ఈ సభలో మున్సిపల్ డాక్టర్ బి చంద్రమౌళి మాట్లాడుతూ భాషా ప్రయుక్త రాష్ట్రాలలో మన రాష్ట్రం మొదటి రాష్ట్రమని, తెలుగువారు భాషాభిమానం పెంచుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా కళాశాలలో తెలుగు సబ్జెక్టులో అత్యున్నత మార్కులు పొందినటువంటి మరియు వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు శాఖ అధ్యక్షులు డాక్టర్ పి. వెంకటేశన్, డాక్టర్ మన్యం నరసింహులు, ఐక్యూఏసి సమన్వయకర్త డాక్టర్ పి. సుజన, డాక్టర్ ఆర్. బి. వాణిశ్రీ, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ హరిబాబు, టి. నరసింహులు, డాక్టర్ వసంత్ కుమార్, బాబురావు, డాక్టర్ గాయత్రి, డాక్టర్ పి. వరలక్ష్మి, సావిత్రి, సూర్య బాబు తదితర అధ్యాపకులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

చెవిరెడ్డికి బెయిల్ మంజూరు కావాలని బస్సు యాత్ర

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి త్వరగా బెయిల్ మంజూరు కావాలని, వెన్నునొప్పితో బాధ పడుతున్న ఆయనకు ఆరోగ్యం బాగుండేలా చూడాలని నడవలూరు గ్రామ ప్రజలు అరుణాచలేశ్వరున్ని మొక్కుకున్నారు. కూటమి ప్రభుత్వం కొలువు దీరిన తరువాత అక్రమ మద్యం కేసులో చెవిరెడ్డిని అరెస్టు చేసి జైలుకు తరలించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 74 రోజులుగా చెవిరెడ్డి జైలులో నిర్బంధంకు గురవడంతో ఆయనను కాపాడాలని నడవలూరు ప్రజలు అరుణాచలం క్షేత్రంకు బస్సుయాత్ర చేయాలని నిర్ణయించుకున్నారు. గ్రామస్తులు కోరిక మేరకు సర్పంచ్ గణపతి రెడ్డి మూడు బస్సులను సిద్ధం చేయగా వంద మంది యాత్రలో పాల్గొన్నారు.

క్షుద్ర పూజలతో ప్రజలు బెంబేలు

విశాలాంధ్ర-సత్యవేడు: మండల పరిధిలోని మదనంబేడు గ్రామంలో గురువారం రాత్రి జరిగిన క్షుద్ర పూజలతో ప్రజలు బెంబేలు చెందుతున్నారు. గ్రామంలోని శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి ఎదురుగా ఉన్న రోడ్డులో కొందరు క్షుద్ర పూజలు నిర్వహించినట్లు గ్రామ వాసులు పలువురు చెప్తున్నారు. నడి వీధి రోడ్డుపై ముగ్గులు వేసి పేడ ముద్దులు వేసి క్షుద్ర పూజలు నిర్వహించడం పట్ల గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. పట్టణంలోని బీసీ కాలనీ ప్రాంతంలో కూడా క్షుద్ర పూజలు జరగడంతో అక్కడ కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేసిన విషయం తెలిసిందే.

వినాయక నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు

విశాలాంధ్ర-సూళ్లూరుపేట: పట్టణ పరిసర ప్రాంతంలోని వినాయక ప్రతిమలు విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు పురపాలక కమిషనర్ కే.చిన్నయ్య ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిమజ్జన సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా కాలంగి నది పరివాహక ప్రాంతంలో విద్యుత్ దీపాల ఏర్పాట్లతో పాటు భారీ ఇనుప కేడ్లను ఇరుపక్కల ఏర్పాటు చేసి పరిసర ప్రాంతంలో గుంతను తవ్వి అందులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేసేలా ప్రత్యేక చొరవ తీసుకున్నారు.

కార్మికుల సమస్యలను పరిష్కరించాలి: ఏఐటీయూసీ

విశాలాంధ్ర-తిరుపతి: రుయా మరియు మెడికల్ కాలేజీ. మరియు మెటర్నిటీ హాస్పిటల్‌లో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల కాంట్రాక్ట్ (ఎ1)- పూర్తయింది. కార్మికులకు జీతాలు పెండింగ్లో ఉన్నాయి అలాగే కార్మికుల వద్ద నుండి కట్ చేసిన ప్రావిడెంట్ ఫండ్ డబ్బులు మరియు యాజమాన్యం చెల్లించవలసిన డబ్బులు పీఎఫ్ ఖాతాలలో జమ చేయకుండా పెండింగ్లో ఉన్నాయని ఏఐటీయుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాధాకృష్ణ మరియు మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కోశాధికారి మహేంద్ర పారిశుద్ధ్య కార్మికులతో కలిసి శుక్రవారం రుయా మరియు మెటర్నిటీ హాస్పిటల్స్ సూపరిటెండెంట్ లకు మరియు మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్‌కి ఒక వినతి పత్రాన్ని కార్మికులతో కలిసి ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణపై టీటీడీ ఈవో సమీక్ష

విశాలాంధ్ర - తిరుమల కల్చరల్ : తిరుమలలో ఘన వ్యర్థాల నిర్వహణపై టీటీడీ ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరితో కలిసి శుక్రవారం తిరుమలలోని అన్నమయ్య భవనంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈవో మాట్లాడుతూ తిరుమలలో ఉత్పత్తి అవుతున్న తడి చెత్తను ఉపయోగించి బయో గ్యాస్, ఎరువులు తయారు చేయడం కోసం టీటీడీ-ఐఓసీఎల్ భాగస్వామ్యంతో బయోగ్యాస్ ప్లాంట్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విభజన అవసరం లేకుండా ఏవిధంగా వ్యర్థాల నిర్వహణను సమర్థవంతంగా అమలు చేయగలమో అలాంటి పద్ధతులను అన్వేషించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ప్రముఖ శాస్త్రవేత్త పద్మశ్రీ శరద్ ఖలే, బయోడిగ్రేడబుల్ వ్యర్థాలను ఉపయోగించి బయో గ్యాస్ ఉత్పత్తి చేయడం పర్యావరణ అనుకూల పరిష్కారం అని పేర్కొన్నారు. త్వరలో టీటీడీకి అనువైన ప్రణాళికను అందజేస్తానని హామీ ఇచ్చారు. అలాగే కూరగాయల వ్యర్థాలతో ఇళ్లలోనే సేంద్రీయ ఎరువులు తయారీ విధానాన్ని ప్రదర్శించారు. ఈ సమావేశంలో టీటీడీ సీఈ సత్యనారాయణ, ఈఈ సుధాకర్, డిప్యూటీ ఈవో సోమన్నారాయణ, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ మధుసూదన్, శాస్త్రవేత్తలు సందీప్ అసోలేకర్, బౌ నిపుర్తే తదితరులు పాల్గొన్నారు.

కాలభైరవా.. నీకు దీపం పెట్టే దిక్కులేదా..?

➪ దయ చూపని పూజారీ

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం వేడం గ్రామంలోని కాలభైరవస్వామి గుడిలో నిత్య దీపారాధన జరగడంలేదు. శ్రీకాళహస్తీశ్వర స్వామి ఆలయానికి అనుబంధంగా ఉన్న ఈ గుడికి పూజారిని నియమించారు. అయితే ఆయన సక్రమంగా రావడం లేదు. ధూప దీప నైవేద్యం జరగడం లేదు. ప్రతిరోజు భక్తులు ఆలయానికి వస్తుంటారు. పూజారి వచ్చినా భక్తుల పట్ల అమర్యాదగా ప్రవర్తిస్తుంటాడనే విమర్శ ఉంది. మంగళవారం, ఆదివారం, అమావాస్య రోజుల్లో భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. ముఖ్యమైన రోజుల్లో కూడా పూజారి రావడం లేదని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటల వరకు పూజారి రాలేదు. ఆయనకు కొందరు భక్తులు ఫోన్ చేసినా ఆయన ఫోన్ అందుబాటులో లేదు. అలంకారం కోసం దేవస్థానం పంపిన పాలు, పూలమాల ఆలయ సమీపంలోని గదిలో భద్రంగా ఉన్నాయి. సక్రమంగా వచ్చే పూజారిని నియమించాలని భక్తులు కోరుతున్నారు.

రాష్ట్రస్థాయి బాల్ బాడ్మింటన్ పోటీలకు నెల్లటూరు విద్యార్థి

విశాలాంధ్ర - గూడూరు: రాష్ట్ర స్థాయి బాల్ బాడ్మింటన్ చాంపియన్ షిప్ పోటీలకు నెల్లటూరు జిల్లా పరిషత్ హైస్కూల్లో పదోవ తరగతి చదువుతున్న .వెంకట కార్తీక్ విద్యార్థి ఎంపికయ్యాడు. ఈ నెల 29 నుండి 31 తేదీ వరకు ప్రకాశం జిల్లాలో చెవురు గ్రామం నందు జరుగుతున్న బాల్ బాడ్మింటన్ పోటీల లో పాల్గొంటాడు. ఈకార్యక్రమంలోహెచ్.ఎంపార్వతమ్మతదితరులు పాల్గొన్నారు.

బంగారు తిరుచ్చిపై విహరించిన అలిమేలుమంగమ్మ

విశాలాంధ్ర - తిరుపతి కలెక్టరేట్: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారు శుక్రవారం సాయంత్రం బంగారు తిరుచ్చి పై నాలుగు మాడా వీధుల్లో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు. ఇందులో భాగంగా అమ్మవారిని వేకువజామున సుప్రభాతంతో మేలుకొలిపి, నిత్య కైంకర్యాలు, అభిషేకం నిర్వహించారు. మధ్యాహ్నం శ్రీపద్మావతి అమ్మవారి ఉద్యానవనంలో అమ్మవారి ఉత్సవమూర్తికి శాస్త్రోక్తంగా అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఉంజల్ సేవ నిర్వహించి, విశేషాలంకరణలో విరాజిల్లుతున్న అమ్మ వారు తిరుచ్చి పై తిరువీధుల్లో విహరిస్తూ భక్తులకు అభయమిచ్చారు. పెద్ద సంఖ్య లో భక్తులు అమ్మవారికి కర్పూర నీరాజనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఈఓ హరీంద్రనాథ్, ఏవిఎస్వో రాధాకృష్ణమూర్తి, ఏఈఓ దేవరాజులు, సూపరింటెండెంట్ రమేష్, ఇన్స్పెక్టర్లు ప్రసాద్, సుబ్బారాయుడు, చలపతి, సుభాస్కర్ నాయుడు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముక్కంటి హుండీ ఆదాయం రూ.1.82కోట్లు

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.1,82,17,085లు వచ్చింది. ఆలయ కార్యనిర్వహణాధాకారి టి.బాపిరెడ్డి పర్యవేక్షణలో శుక్రవారం హుండీ ఆదాయం లెక్కించారు. ప్రధాన హుండీలతో పాటు పరివార దేవతల వద్ద ఉన్న హుండీల ద్వారా పై ఆదాయంతో పాటు 58.4గ్రాముల బంగారం, 510.6కిలోల వెండి, 265 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయి. గత నెల 30వ తేదీ నుంచి 30 రోజుల వ్యవధిలో ఈ ఆదాయం వచ్చినట్లు ఆలయ అధికారులు తెలిపారు.

తెలుగు భాష ఔన్నత్యాన్ని చాటుదాం

- ఘనంగా తెలుగు భాషా దినోత్సవం
- ఆకట్టుకున్న తెలుగు తల్లి వేషధారణలు

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ : మాతృభాష తెలుగు ఔన్నత్యాన్ని చాటుతూ మన భాషా సంపదను భావితరాలకు అందించాల్సిన బాధ్యత తెలుగువారైన మనందరి పైన ఉందని అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు యువశ్రీ మురళి అన్నారు.మండలంలోని కల్లివెట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో శుక్రవారం వ్యావహారిక భాషా పితామహులు గిడుగు రామ మూర్తి పంతులు జయంతి సందర్భంగా నిర్వహించిన తెలుగు భాషా దినోత్సవం వేడుకలు ప్రధానోపాధ్యాయురాలు వాణి అధ్యక్ష తన పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు యువశ్రీ మురళి ఆధ్వర్యంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా యువశ్రీ మురళి మాట్లాడుతూ ఆధునిక తెలుగు సాహిత్యానికి వైతాళికులని చెప్పదగ్గ ముగ్గురిలో.. వీరేశలింగం, గురజాడలతో పాటు గిడుగు కూడా ఒకరు. ఆయన తన జీవిత కాలంలో చేయవలసిన మహెూ ద్యమాలెన్నో చేపట్టారు.నేటి బాలలే రేపటి భాషా వారసుల మన్నారు, మమ్మీ, డాడీ పాశ్చాత్య సంస్కృతిని విడనాడి తెలుగు భాష వైభవాన్ని చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. తెలుగు తల్లి వేష ధారణలు వేసిన విద్యార్థినులు దీపిక, సుష్మా కుమారిలు ఆకట్టుకు న్నారు. భాషా దినోత్సవం సందర్భంగా శతక పద్య పోటీ లు, వ్యాసరచన, చిత్రలేఖనం, క్విజ్ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యా ర్థులకు విజ్ఞానాన్ని పంచే విలువైన పుస్తకాలు బహుమ తులుగా అందించారు. అనంతరం క్రీడా దినోత్సవం సందర్భంగా విద్యార్థు లకు ఆటలు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులు పేర్నిటి సుబ్బారావు బృందం తెలుగు భాష దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్‌బాబు, దాసు,లక్ష్మయ్య,జగన్నాథం, మాధవీలత పాల్గొన్నారు.

రాజకీయాలకు అతీతంగా

చిత్తూరు అభివృద్ధి

- ➪ చిత్తూరు ఎమ్మెల్యే గురజాల
- ➪ ప్రశాంతంగా కౌన్సిల్ అత్యవసర సమావేశం
- ➪ పలు అజెండా అంశాలు ఆమోదం

విశాలాంధ్ర - చిత్తూరు : రాజకీయాలుపక్కన పెట్టి అందరూ కలిసి వస్తే చిత్తూరు అభివృద్ధి మరింత వేగవంతం చేయవచ్చని ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ చెప్పారు. చిత్తూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం నగర మేయర్ ఎస్.అముద అధ్యక్షతన జరిగింది. సందర్భంగా పలు అజెండా, అంశాలపై సభ్యులు చర్చించి ఆమోదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిత్తూరు నగరాన్ని అభివృద్ధి చేయాలని సంకల్పంతో రాజకీయాలకు వచ్చా నని ఎన్ని ఆటంకాలు, విమర్శలు వచ్చినా.రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులు పూర్తి చేయడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. రోడ్లు, మౌలిక సదుపాయాలు మెరుగ్గా ఉంటేనే నగరాలు అభివృద్ధి చెందుతాయని ఈ దిశగా చిత్తూరు నగరాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేయడానికి, ప్రైవేట్ సంస్థలు, వ్యక్తులు పెట్టుబడి పెట్టేలా నగరాన్ని తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నట్లు చెప్పారు. నగరంలోని ప్రధాన రహదారులన్నీ అభివృద్ధి చేసి, కూడళ్లను సుందరీకరణ చేయాలని, ఇందుకోసం ప్రతి ఒక్కరు కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ప్రధాన రహదారుల విస్తరణ కోసం సంబంధిత స్థల యజమానులతో స్థానిక కార్పొరేటర్లు మాట్లాడి అవగాహన కల్పించాలన్నారు. ఇద్దరు డిప్యూటీ మేయర్ల ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల కార్పొరేటర్లు కమిటీగా ఏర్పడి అవగాహన కల్పించి రోడ్ల విస్తరణను వేగవంతం చేయాలన్నారు. నగరంలోని నీవా నదికి సంబంధించి కల్వర్టర్లు, బ్రిడ్జిల నిర్మాణానికి రూ.130 కోట్లతో ప్రభుత్వానికి ప్రతిపాదనలను పంపించామన్నారు. సాంబయ్యకండిగ వై జంక్షన్ నుండి కట్టమంచి రోడ్డును అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించినట్లు చెప్పారు. మేయర్ ఎస్.అముద మాట్లాడుతూనగర అభివృద్ధికి తీసు కుంటున్న చర్యలకు సభ్యులంతా కలిసికట్టుగా మద్దతు తెలపాలని కోరారు. డిప్యూటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆధ్వర్యంలో జరుగు తున్న ప్రధాన రహదారుల విస్తరణ, అభివృద్ధి పనులకు తమ మద్దతు ఉంటుందని, రాజకీయాలకు అతీతంగా అభినందిస్తున్నట్లు చెప్పారు. ఇదే తరహాలో మిగిలిన సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకోవాలని కోరారు. సభ్యులు పలు అంశాలపై మాట్లాడారు. స్థానికంగా వార్డుల్లో నెలకొన్న సమస్యలను కౌన్సిల్ ముందుకు తెచ్చారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు కమిషనర్ పి నరసింహ ప్రసాద్ సమాధానాలు ఇచ్చారు. వార్డుల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటా మని వివరించారు. సమావేశంలో భాగంగా సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రూల్స్ ప్రకారం జనాభాకు తగినట్లు పబ్లిక్ హెల్త్ కార్మి కులను అదనంగా నియమించు కోవడానికి. 15వ ఆర్థిక సంఘం నిధులతో సాంబ య్యకండిగ వై జంక్షన్ నుండి కట్టమంచి బైపాస్ రోడ్డు నిర్మాణానికి, నగరపాలక సంస్థలో పోస్టుల క్రమబద్ధీకరణ, కట్టమంచి చెరువు కట్ట అభివృద్ధి, మునిస్వామి నాయుడు పార్కులో మద్రాస్ ప్రెసిడెన్సీ మాజీ ముఖ్యమంత్రి బొల్లినేని మునస్వామి నాయుడు విగ్రహం ఏర్పాటు, ఆప్కాస్ ఉద్యోగులకు వేతనాల పెంపు, గడువు తరు వాత దరఖాస్తు చేసే జననం మరణం ధ్రువీకరణ పత్రాల రుసుముల సవరణ, మరి కొన్ని అంశా లపై కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించారు. సమావేశంలో కార్పొరేటర్లు,కోఆప్షన్ సభ్యులు,నగరపాలక అధికారులు పాల్గొన్నారు.